

సమస్యలు తెలుసుకుంటున్న వంశీచంద్‌రెడ్డి

# విద్యుత్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం..

**మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి**

**తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల 327 (ఐఎన్‌టీయుసి) సర్వసభ్య సమావేశం**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటుందని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ 327 (ఐఎన్‌టియుసి) సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం, కొత్త పిఆర్‌సి అమలు, విద్యుత్ సంస్థలో నిలిచిపోయిన ప్రమోషన్లు, ప్రతినెల 1వ తేదీన జీతాలు యూనియన్ భవనం నిర్మాణం కోసం స్థల కేటాయింపు వంటి అంశాలపై చర్చించారు. ఐఎన్‌టియుసి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ, అందరం కూడా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులమని, మిమ్మల్ని అందరిని కూడా కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత మా ప్రభుత్వానిదే అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ ఎస్. వినోద్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు బాబయ్యనాయక్, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు రాములుయాదవ్, కార్యదర్శి కెఎల్ శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయిబాబా, ఉదయ్‌కుమార్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు అండగా ..

# గద్వాలలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

**గద్వాల ప్రతినిధి మార్చి 15 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంటు ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ గద్వాల కాంగ్రెస్ ఇంచార్జి సరిత తిరుపతయ్యలు అన్నారు. ప్రపంచ ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాల పాటు ప్రధాని గా ఉన్న కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది ప్రజలపై పన్నుల భారం పడకుండా పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన అందించడం జరిగిందన్నారు. ఆధార్‌కార్డు, గ్రామీణ ఉపాధి హామి జాబ్ కార్డు, ప్రజల చేతికి సమాచారం హక్కు చట్టం అధికారం కాంగ్రెస్ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మనుషుల చిచ్చు పెడుతుందని విమర్శలు చేశారు. నిరుద్యోగాన్ని పెంచిందని, పెట్రోల్, డిజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు, పెంచి పేద, మధ్యతరగతి ప్రజలు కొనలేని , తినలేని పరిస్థితులు తీసుకొచ్చారని అన్నారు. శుక్రవారం చైర్మన్ సరిత ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నుండి జములమ్మ దేవాలయం వరకు సంపత్‌కుమార్ పాదయాత్ర చేశారు. ఈ యాత్రలో ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.సంపత్‌కుమార్, జెడ్పిచైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పి చైర్‌పర్సన్ బండారి భాస్కర్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, ఎం.ఎ ఇసాక్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, రామలింగేశ్వర కాంళ్లే, ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, సురేశ్, ఆనంద్, తిమోతి, నాగరాజు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, మహమ్మద్, మనోజ్, జయకృష్ణ, ఆయా మండల గ్రామ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ సరిత, ఎఐసిసి కార్యదర్శి సంపత్, మాజీ చైర్మన్ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య

# కందనూలు గడ్డపై తొలిసారి అడుగు పెడుతున్న మోడీ...

- లక్షకు పైగా జనం తరలివచ్చేలా ఏర్పాట్లు
- 3వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు...
- ఎంపీగా గెలిపిస్తే నాగర్‌కర్నూల్ లోక్‌సభ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా: ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్
- నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్
- ఎంపీగా గెలిచి పాలమూరు ఖ్యాతిని చాటుతా... పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ
- సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ రాములు.

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 15 ప్రభాతవార్త:** కందనూలు గడ్డపై తొలిసారిగా ప్రధాని మోడీ అడుగు పెడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలదృష్ట్యా నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప సభకు ప్రధాని మోడీతో పాటు జాతీయ, రాష్ట్ర అగ్ర నేతలు హాజరవుతున్నారు. సభఏర్పాట్లను నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్, జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు అభ్యర్థి డీకే అరుణలతో పాటు పలువురు నాయకులు సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేస్తున్నట్లు ఎంపీ రాములు పేర్కొన్నారు.

**ఎంపీగా గెలిపిస్తే నాగర్‌కర్నూల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా..**

**నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ముచ్చటగా మోడీ మూడోసారి ప్రధాని కావడానికి మీ వంతు సహాయ సహకారాలు అందిచనవారవుతారని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్ అన్నారు. ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. మోడీ నాయకత్వంలో పనిచేసేందుకు ఎంతోమంది ఉత్సాహంగా ఉన్నారని, వారందరిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ రాములు, నాగర్‌కర్నూల్, పాలమూరు పార్లమెంట్ అభ్యర్థులు భరత్‌ప్రసాద్, డీకే అరుణలతో పాటు పలువురు నాయకులు

**ఎంపీగా గెలిచి పాలమూరు ఖ్యాతిని చాటుతా...**

**పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ**

పాలమూరు పార్లమెంట్ అభివృద్ధిలో వెనుకంజలో ఉందని, పాలమూరు ఎంపీగా గెలిచి పాలమూరు పార్లమెంట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు అభ్యర్థి డీకే అరుణ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో దృష్ట్యా నిర్వహిస్తున్న విజయ సంకల్ప సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరవుతున్నారని, సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

**మోడీని మూడోసారి ప్రధానిగా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు:ఎంపీ రాములు**

మోడీని మూడోసారి ప్రధానిగా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ పోతుగంటి రాములు పేర్కొన్నారు. శనివారం ఉదయం 11.30 మోడీ సభ స్థలికి విచ్చేస్తున్నారని, జిల్లా కేంద్రంలో నిర్వహించే విజయ సంకల్ప సభ నుంచి ప్రధాని మోడీ ఎన్నికల శంఖారావం పూరి ంచనున్నారని ఆయన పేర్కొన్నారు. అయోధ్య రాముడికి ఆలయం నిర్మించిన మోడీని మూడోసారి ప్రధానిగా చేయాలని ప్రజలందరు సిద్ధంగా ఉన్నామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం గతంలో బీజేపీ అభ్యర్థి లేకపోవడంతో ఎన్నో పనులు నిలిచిపోయాయని, అభివృద్ధిని కాంక్షించి బీజేపీ పార్టీలోకి వచ్చానని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జాతీయ రహదారి 167 పనులు, గద్వాల్ టూ మాచర్ల రైల్వే పనులను త్వరలో పూర్తి చేసి కేంద్రానికి, రాష్ట్రానికి వారధిగా ఉంటామని భరోసానిచ్చారు. గద్వాల్ టూడోర్నకల్ రైల్వేలైన్‌కు కేంద్ర ప్రభుత్వం సర్వే కోసం రూ.14కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో నాగర్‌కర్నూల్, పాలమూరు స్థానాలను గెలిచి మోడీకి కానుకగా అందిస్తామన్నారు. సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీ రాములు తెలిపారు. సభ ఏర్పాట్లను జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ ఎమ్మెల్యే ఎంపీఎస్ ప్రభాకర్‌రెడ్డి, ఎల్లేటి సుధాకర్, జక్క రఘునందన్‌రెడ్డి, దిలీప్‌చారిలు పరిశీలించారు.



మీడియాతో మాట్లాడుతున్న డీకే అరుణ

# తాటిపర్తిలో పెట్రోగ్యాస్‌పై హెచ్‌పిసిఎల్ జీఎం అవగాహన..మాక్ డ్రిల్..!!

**భూత్పూర్, మార్చి 15, ప్రభాతవార్త :** హిందుస్థాన్ పెట్రోల్ కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్‌పిసిఎల్) పెట్రో గ్యాస్ పైప్ లైన్ తెలంగాణలో దాదాపుగా 240కిలో మీటర్ల మేర వెళ్లింది. ఈ గ్యాస్ పైప్ లైన్ కర్నాటకలోని హసన్ నుంచి తెలంగాణలోని చర్లపల్లి వరకు దాదాపుగా 640కిలోమీటర్ల వరకు ఉంది. ఇందులో 400కిలో మీటర్లు కర్నాటకలో ఉండగా, 240కిలోమీటర్లు తెలంగాణలో గ్రామాలకు దాదాపుగా కిలోమాటర్ దూరంలో భూమిలో పూడ్చబడింది. ఈ పైప్ లైన్ కర్నాటకలోని హసన్, రాయిచూర్ మీదుగా తెలంగాణలో గద్వాల, జోగుళాంబ, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ హైదరాబాద్ తదితర ఐదు జిల్లాల మీదుగా వెళ్తోంది. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం కప్పెట, కొత్తమొల్గర, కరివెన, కొత్తూర్, తాటిపర్తి, నసరుల్లాబాద్, రాజాపూర్, బాలానగర్, షాద్‌నగర్, శంషాబాద్‌ల మీదుగా చర్లపల్లికి వేశారు. గ్రామాల్లో పైప్‌లైన్ అనుకోకుండా ప్రమాదవశాత్తు లీకేజీ ఏర్పడితే అక్కడి స్థానికులు, గ్రామస్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం హెచ్‌పిసిఎల్ జనరల్ మేనేజర్ నరసింహ్మారావు ఆధ్వర్యంలో కంపెనీ అధికారులు, సిబ్బంధి ఆఫ్ సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ జనరల్ మేనేజర్ నరసింహ్మారావు మాట్లాడుతూ ప్రమాదకర పైప్ లైన్ ఉన్నందున రైతులు పైప్ లైన్ మార్గంలో 18మీటర్ల వరకు ఎలాంటి బోరు బావులు వేయరాదని, తాగునీటి కోసం పైప్‌లైన్ పక్కన తవ్వకాలు చేయరాదని, పెద్ద పెద్ద వృక్షాలు పెంచరాదని, కాలువలు తవ్వకూడదని, ఈ మార్గం గుండా భారీ వాహనాలు వెళ్లకుండా చూడాలని, ఒకవేళ అనుకోకుండా గ్యాస్ పైప్‌లైన్ లీకేజీ అయితే కంపెనికిగాని, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని గ్రామస్థులు, రైతుల్ని కోరారు. గ్యాస్ పైప్‌లైన్ కంపెనీ టోల్ ఫ్రీ నెంబరు 8712611489కి వెంటనే సమాచారం తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజ్ బాబురావు, డిప్యూటీ ఇన్స్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మనోహర్‌రెడ్డి, డివిజనల్ ఫైర్ ఆఫీసర్ కిషోర్, ఎంపిఓ శ్రీదేవి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీధర్‌రెడ్డి, భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు, ఎంపీటీసీ పుల్లయ్య, హెచ్‌పిసిఎల్ అధికారులు, సిబ్బంధితో పాటు స్థానిక మాజీ సర్పంచి ఆకుల వెంకటయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.



పైప్‌లైన్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తాటిపర్తిలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న హెచ్‌పిసీఎల్ జీఎం ఇతర అధికారులు



తాటిపర్తికి సమీపంలో పైప్‌లైన్ మార్గంలో ఆఫ్ సైట్ మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

# మామ చేతిలో అల్లుడు హత్య..

**సహకరించిన కూతురు**

**భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా హత్య**

**మృతదేహాన్ని పాతిన ప్రదేశాన్ని పరిశీలించిన డీఎస్పీ**

**చిన్నచింతకుంట, మార్చి 15 ప్రభాతవార్త :** భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా మామ చేతిలో అల్లుడు హత్య సంఘటనకు సహకరించిన భార్య ఉదంతం చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు మూసాపేట మండలం వేముల గ్రామానికి చెందిన సాయన్న (38)తో కురుమూర్తి గ్రామానికి చెందిన డోలు వెంకటన్న కుమార్తె గాయత్రికి గత 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. దీంతో జనవరిలో గాయత్రి పుట్టింటికి వచ్చింది. మార్చి 10న మృతుడు సాయన్న అత్తవారింటికి వచ్చి భార్యతో కలిసి ఉండగా మామ డోలు వెంకటన్న అల్లున్ని చూసి ఆగ్రహంతో కర్రతో తలపై దాడిచేయగా తీవ్ర రక్తస్రావం కాగా అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కూతురు గాయాత్రి సహకారంతో సంచిలో మూటకట్టి ద్విచక్రవాహనం (టివిఎస్ ఎక్సెల్) పై శవాన్ని అల్లిపూర్ శివారు ప్రాంతంలోని ఊకచెట్టువాగులో గోతి తీసి శవాన్ని ఊడ్చిపెట్టారు. రక్త మరకలు ఉన్న బట్టలను గ్రామ సమీపంలోని బావిలో పడేశారు. మరుసటి రోజు సాయన్న కనిపించడం లేదని మృతుని తల్లి దండ్రులకు సమాచారంఇవ్వగా మృతుని కుటుంబసభ్యులు వెతికిన



సాయన్న (ఫైల్)

## ఉన్నతంగా రాణించాలంటే అందుకు

# తగ్గ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి..

**నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమం : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి మార్చి 15 ప్రభాతవార్త:** ఏ రంగంలోనైనా ఉన్నతంగా రాణించాలంటే అందుకు తగ్గ తెలివితేటలు, నైపుణ్యాలు, వ్యక్తిత్వం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో రెండవ బ్యాచ్ ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు తమ వృత్తి పట్ల దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు తమ వృత్తిలో బాగా రాణించాలంటే తెలివితేటలు, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం చాలా ముఖ్యమని ఉద్భోధించారు. ఆసుపత్రికి వచ్చే రోగి దనికుడైన పేద వాడైన ఇద్దరికి సమాన సేవలు అందించాలని సూచించారు. వారిలో మనోధైర్యాన్ని నింపడమే కాకుండా జబ్బును నయం చేసే కీలకపాత్ర నర్సులది అని తెలిపారు. కాబట్టి, నర్సింగ్ రంగంలో ఉండేవారి సేవలు ఎంతో ముఖ్యమని కలెక్టర్ కొనియాడారు. కరోనా కష్టకాలంలో నర్సులసేవలు ఎంతోకీలకంగా నిలిచాయని గుర్తు చేశారు. ఏ రంగంలో అడుగుపెట్టినా ఆ వృత్తిలో ఉన్న విలువలను ఆకళింపు చేసుకుని పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలను పుణికిపుచ్చుకోవాలని సూచించారు . ప్రతి ఒక్క విద్యార్థికి తరగతి గదిలో నేర్చుకునే విషయాలతో పాటు క్షేత్ర స్థాయిలో వెళ్లి ప్రాజెక్టులు శిక్షణ ఎంతో ముఖ్యమని చెప్పారు. శిక్షణలో ఉన్నప్పుడు మనకు ఏదైనా తెలియని విషయం ఉంటే తెలిసిన వారి నుంచి అడిగి నేర్చుకోవాలన్నారు . ప్రతి ఒక్కరికి భాషా నైపుణ్యాలు సైతం చాలా ముఖ్యమని తెలుగుతో పాటు ఇంగ్లీష్ భాషాలో నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. డీపీఆర్వో సీతారం మాట్లాడుతూ నర్సింగ్ అనేది సేవాభావంతో కూడిన గొప్ప వృత్తి అని అన్నారు. ఒక రోగికి జబ్బును నయం చేయడంలో డాక్టర్‌తో పాటు నర్సులది కీలక పాత్ర ఉంటుందన్నారు. కాబట్టి రోగికి చికిత్స చేయడంలో చక్కటి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. అంతకు ముందు జిల్లాకలెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇంద్ర, ఝాన్సీ బాయి, అడ్మిన్ విభాగం సిబ్బంది, శ్రీధం రెడ్డి, రవీందర్, లెక్చరర్లు, ప్రవీణ్, సరస్వతి, ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

## ఒత్తిడిని అధిగమిస్తే...


# విజయం మనదే..

**- పరిక్షల వేళ భయం వద్దు.. - భయంతో మెదడు మొద్దుబారే అవకాశం..**

**- సాధనదిశగా ముందుకు సాగాలి..- లక్ష్యం నూతన ఉత్సాహాన్ని నింపుతుంది..**

**- పరిక్షల సమయంలో నిద్ర,సమతుల ఆహారం అవసరం**

**దేవరకద్ర, మార్చి 15 ప్రభాతవార్త:** అనేక మంది విధ్యార్థులు పరిక్షలు దగ్గరపడుతున్న కొద్ది ఒత్తిడికి గురవుతున్నారు. ఇలా ఒత్తిడి కొనసాగితే కష్టపడి చదివింది కూడ గుర్తుకు రాదు. పరిక్షలు సరిగ్గా రాయలేకపోతామనే భావన వారిని మరింత భయపెడుతుంది. ఇది విధ్యార్థి స్వయంగా సృష్టించుకోనే ఒత్తిడి. పాఠ్యాంశాల క్లిష్టత, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు ఒత్తిడిని పెంచుతాయి. పరిక్షలు అనగానే చలామంది విధ్యార్థులు భయంతో మెదడు మొద్దుబారిపోతుంది. ఈ పరిస్థితిలో విధ్యార్థులు చదువలేరని సైకాలజిస్టులు, విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఇంటర్, రాబోయే పదవతరగతి పరిక్షల సందర్భంగా తల్లితండ్రులు విధ్యార్థులు పాలించాల్సిన వాటి గురించి వారు పలు సూచనలు ఇస్తున్నారు.



**ఇతరులతో పోల్చుకోవద్దు..**

చదువుకొనేటప్పుడు ఇతరులతో ఎప్పుడేగాని పోల్చుకోవద్దు. అలా పోల్చుకోవడం వల్ల అత్మన్యూనతాభావం వస్తుంది. దాంతో అసూయ, ఈర్ష్య కూడ వచ్చే అవకాశం ఉంది. వ్యక్తులతో కాకుండా గతంలో మీరు చదివిన విధానాన్ని, ఇప్పుడు చదువుతున్న విధానాన్ని పోల్చుకోవాలి. మీ సామర్థ్యాన్ని ఎప్పుడూ కూడ తక్కువగా అంచనా వేసుకోకూడదు. మీరు మీ కుటుంబం కోసమో, చదివే విధ్యాసంస్థ కోసమో, మీ మీద ఉపాధ్యాయులు పెట్టుకొన్న అంచనా కోసమో చదువడం లేదు. మీరు మీ ఉజ్వల భవిష్యత్తుకోసం చదువుతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడానికి ప్రయత్నించాలి. అప్పుడు తప్పక విజయం సాదించగల్గుతారు.

**ఒత్తిడిని అదిగమించాలి..**

పరిక్షల ఒత్తిడిని అధిగమించడానికి విశ్వాసం, పట్టుదల, సంకల్పం, ఏకాగ్రత పునాదులపై విజయ సాధనాన్ని నిర్మించుకోవాలి. గతంలో ఎప్పుడో తక్కువ వచ్చిన మార్కులు వచ్చినంత మాత్రాన ఎప్పుడూ అలగే రావు అన్న విషయాన్ని గ్రహించాలి. తక్కువ మార్కులు రావడానికి గల కారణాలను మాత్రమే విశ్లేషించుకోవాలి. తప్పులు చేసినట్లు అనిపిస్తే వాటిని తిరిగి చేయకుండా జాగ్రత్త పడాలి.

**క్రమపద్ధతిలో చదువాలి..**

పాఠ్యాంశాన్ని క్రమపద్ధతిలో చదువుతూ ఎప్పటికప్పుడు పునశ్చరణ చేసుకొంటుండాలి. ఒక్కో ఆధ్యాయం చదివి..చూడకుండా రాసుకొంటే మీ మీద మీకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నేనే చేయగలను అన్న నమ్మకం అత్యవిశ్వాసాన్ని పట్టుదల పెంచుతుంది.

**స్వష్టమైన లక్ష్యం అవసరం..**

రాబోయే పరిక్షల్లో ఎన్ని మార్కులు సాదించాలనుకొంటున్నారో.. ముందుగానే నిర్ణయించుకోవాలి. లక్ష్యం మీలో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. స్పష్టమైన లక్ష్యం, ప్రణాళికతో ముందుకు దూసుకపోవాలి. అప్పుడే అనుకొన్న గమ్యానికి సునాయసంగా చేరుకొంటారు. మంచి నిద్ర, సమతుల ఆహారం, అకుకూరలు. పండ్లరసాలు తీసుకోవడం ద్వారా శక్తి వస్తుంది. అనుకొన్న పని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలంటే దాన్ని కాగితం పై రాసుకొని అధ్యయనం చేయాలి. రోజూ దానిని చూస్తుండాలి. అది కర్తవ్యాన్ని గుర్తుచేసి లక్ష్యసాధన దిశగా ప్రేరేపిస్తుంది.

**నేర్చుకొంటే అన్ని సులువే..**

పరిక్షలు దగ్గరపడుతుంటే చదువని పాఠ్యాంశాలు భయపెడుతుంటాయి. చదువకుండా వాయిదా వేస్తే సమయం దగ్గరపడుతున్నా కొద్ది భయం ఎక్కువవుతుంది. కాబట్టి ఇప్పుడే మొదలు పెట్టండి. ఏదైన నేర్చుకునే వరకు కష్టంగా ఉంటుంది. నేర్చుకొంటే అన్ని సులువన్న విషయాన్ని గమనించాలి.

-చూడకుండా రాయిలి..

చదివిన ప్రతిదీ చూడకుండా రాయాలి. పరిక్షల్లో తప్పులు లేకుండా రాసినదానికి మంచి మార్కులు వస్తాయి. రాస్తే సమయం వృధాకాదు. సాదన వల్ల సామాన్యులు.. అసామాన్యులుగా మారుతారు. పరిక్షలు దగ్గర పడుతున్న కొద్ది రెట్టింపు ఉత్సాహంతో చదువాలి. కష్టమైన సబ్జెక్టుకు ఎక్కువగా ప్రాముఖ్యతను ఇచ్చి ముందుగా పూర్తి చేయాలి. భయం వీడితే జయం మనదే అన్న విషయం గుర్తుచేసుకోవాలి.

## వనపర్తి నియోజకవర్గంలో

# తీరనున్న కరెంటు కష్టాలు..

**ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సమావేశమైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**30 ఏళ్ల నాటి విద్యుత్ లైన్ల ఆధునీకరణకు రంగం సిద్ధం**

**వనపర్తి టౌన్, మార్చి 15, ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గ పరిధిలో 30 ఏళ్లుగా విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్న గ్రామీణ, పట్టణ ప్రజలకు రైతులకు విద్యుత్ పరమైన సమస్యలు పరిష్కారం కానున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో ప్రత్యేకంగా సమావేశమై విద్యుత్ సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం, వనపర్తి మండలం చిమనగుంటపల్లిలో..33కేవి విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే కోరగా ఆయన అనుకూలంగా స్పందించారు. అదేవిధంగా దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణానికి డివిజన్ 1, డివిజన్ 2, ఏర్పాటుకు ఎమ్మెల్యే కోరగా అందుకు సైతం మంత్రివర్యులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి టౌన్ సెక్షన్ 1, టౌన్ సెక్షన్ 2, విభాగాలను ఏర్పాటు చేస్తే మెరుగైన విద్యుత్ సరఫరాను అందించగలుగుతామని ఎమ్మెల్యే మంత్రికి దృష్టికి తీసుకువెళ్లగా అందుకు సైతం ఆయన సానుకూలంగానే స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట మండలం బుద్దారం, తాడిపర్తి గ్రామాలలో 33 కేవి విద్యుత్ లైన్ లు ఇళ్ల పై ఉన్నాయని వాటితో పాటు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో 11 కేవి విద్యుత్ లైన్లు ఇళ్లపై ఉన్నాయని ఈ లైన్లను తొలగించి ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులను లేకుండా చేయాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వాటిని మార్పిడి చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో 30 ఏళ్ల నాడు ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు చాలావరకు దెబ్బతిని ఉన్నాయని వాటిని సరి చేసేందుకు కావలసిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు అందించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరడంతో మంత్రి అనుమతి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ సంబంధిత ట్రాన్స్ఫార్మర్లను సైతం అందించి అన్నదాతలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే మంత్రిని కోరగా విద్యుత్ పరమైన ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని విద్యుద్దీకరణ పట్ల వనపర్తిని ముందంజలో ఉండేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..

**అమరచింత,మార్చి 15,ప్రభాతవార్త:** వెనుకబడిన వాల్మీకి కులస్తుల కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమ ని వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు హర్ష వెంకటేష్,వాల్మీకి సంక్షేమ సంఘం కార్యదర్శి,ఎం. ఆంజనేయులు అన్నారు.శుక్రవారం అమరచింతల విలేకరులతో మాట్లాడుతూ,ఆర్థికంగా,రాజకీయం గా వెలువ వెనుకబాటుకు గురవుతున్న వాల్మీకులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాక రమని వారి ఆవేదన వ్యక్తం చేశారు.వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆందోళన చేస్తున్న వా ల్మీకులకు గత ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని చెప్పిన అమలు కాలేదని వారన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి ఉపాధి పొందేందుకు వాల్మీకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం మోసం చేసినట్లే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాల్మీకులను మోసం చేస్తే రాబోయే పార్లమెంటు ఎన్నికలలో రాజకీయ నాయకులకు బుద్ధి చెప్తామని మోసం హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో కడియాల యాదగిరి,దేవర్ల సురేష్,ఆటో వెంకి,చిన్న,నారాయణ,శ్రీనివాసు లు, టి రమేష్,జలంధర్,కావలి అంజి,తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్లపల్లి ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీలో చేరిక..



**ఉప్పునుంతల,మార్చి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామా నికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి కడారి రామలక్ష్మమ్మ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెతో పాటు ఆమె తనయుడు రామస్వామి బిఆర్ఎస్‌కు రా జీనామా చేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. మామళ్ళపల్లి ఎంపిటిసికి ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వివిధ పార్టీల నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న 6 గ్యారంటీలతో పాటు వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ల అనంతరెడ్డి, ఎంపిపి తిప్పర్తి అరుణా నర్సింహారెడ్డి, మాజీ సర్పం చ్ వేముల నరసింహారావు, కాల్వ గోవర్ధన్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతయ్యగౌడ్, యువ నాయకులు సూరం ప్రశాంత్‌రెడ్డి (బిట్టు) పాల్గొన్నారు.

## పండితులకు అనుకూల తీర్పుపై భాషా పండితుల ప్రత్యేక అభినందనలు

**ఉప్పునుంతల,మార్చి 15 ప్రభాతవార్త :** ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న భాషా పండితులకు అప్‌గ్రేడేషన్ విషయంలో తెలుగు, హిందీ,ఉర్దూ పోస్టులను భాషా పండితుల ద్వారానే భర్తీ చేయాలని కోర్టు తీర్పు వెలువడడంతో ఆర్‌యుపిపిటిఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, నాయకులు రుప్లానాయక్, బొమ్మసాని శ్రీనివాసులు, బలుమూరు బసవయ్య, మహ్మద్ బురాన్, సాజిద్‌లు ప్రత్యేకంగా అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో భాషా పండితుల అప్‌గ్రేడేషన్‌పై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. పండితులు అనుకూలంగా తీర్పునివ్వడంతో జిల్లా వ్యాప్తంగా భాషా పండితులు ఆనందంలో మునిగిపోయారని వారు పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా అప్ గ్రేడేషన్‌పై జరుగుతున్న న్యాయ పోరాటం తుది దశకు చేరుకొని పండితుల పట్ల తీర్పు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ న్యాయ పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కొత్తకోటలో కాన్షిరాం జయంతి వేడుకలు..



**కొత్తకోట,మార్చి 15,ప్రభాతవార్త :** కొత్తకోట మండల మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవా రం బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షిరామ్ 90వ జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు రాజమౌళి ము దిరాజ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు రా జ్యాధికారం అందించిన గొప్ప మహోన్నత మైన వ్యక్తి కాన్సిరాం అదే విధంగా బీసీలకు 27శాతం రిజర్వేషన్లు సాధించి పెట్టిన రాజనీతిజ్ఞుడు కాన్సిరాం అని ఆయన సేవలను కొనియాడా రు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ సంతోష్ రెడ్డి,జిల్లా ఉ పాధ్యక్షులు మాసన్న,పార్టీ నాయకులు కురుమన్న, దినకర్,సాగర్,లక్ష్మణ్,రవీందర్,ఎండి గౌడ్, రాములు,కురుమన్న,కళ్యాణ్,శ్రీకాంత్,ఎర్రన్న తదిత రులు పాల్గొన్నారు.


## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపిక..

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 15 ప్రభాతవార్త :** 2024,25 సంవత్సరానికి గాను బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ఉచిత విద్యను పొందేందుకు అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి జిల్లా నుండి ఒక సీటుకు లక్కి డ్రా ద్వారా చిట్యాల మన్విత్ మహ్మదాబాద్ మండలాన్ని ఎంపిక చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిడి పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి, ముగ్గురు హెచ్‌ఎంలు, సంబంధిత జిల్లాల నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లక్కిడ్రా తీసి ఒకసీటుకు చిట్యాల మన్విత్‌ను ఎంపిక చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి పాండు మాట్లాడుతూ మొత్తం 17 దరఖాస్తులు స్వీకరించగా, అందులో సరిపడా వయస్సు, కుల ధృవీకరణ పత్రం లేకపోవడం, తదితర కారణాల వలన మూడు దరఖాస్తులు తిరస్కరించినట్లు, మిగిలిన 14 దరఖాస్తుల నుండి లక్కి డ్రా ద్వారా మహ్మదాబాద్ మండలం చిట్యాల మన్విత్ ఎంపికైనట్లు తెలిపారు. అదనంగా ఇద్దరిని వెయిటింగ్ జాబితా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు.

## బిసిలను విస్మరించడమే ప్రజాస్వామ్యమా..?

**జడ్చర్ల,మార్చి 15 ప్రభాతవార్త:** మెజార్టీ ప్రజలైన బిసిలకు పాలనలో భాగస్వామ్యం కల్పించకపో వడం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధం కాదా బిసిలు రాజకీయ పార్టీల ఉనికిని కాపాడే కాపలా దారులేనా అని రాజకీయ పార్టీల తీరుపై బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ శుక్ర వారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నుండి పార్లమెంట్ ఎన్నిక ల వరకు ఎన్నికలలో కొన్ని కులాలకే అవకాశం కల్పిస్తూ మెజార్టీ ప్రజలైన బిసిలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటూ పాలనలో భాగస్వామ్యం కల్పించకుండా అన్యాయం చేస్తు న్నారని మండిపడ్డారు.బిసిలకు కావాల్సింది సంక్షేమపథకాలు కాదని,ప్రభుత్వ,ప్రైవేట్‌రంగ సంస్థల తోపాటు రాజకీయ రంగంలో కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాం డ్ చేశారు.బిసి నాయకులైన బండారు శాంతికుమార్‌కు పార్లమెంట్ సీటు కేటాయించకపోవడం సరికాదని పేర్కొన్నారు.రానున్నఎన్నికల్లో పార్టీలకు తగినగుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## వడ్డెర సమస్యలు పరిష్కరించండి ఎమ్మెల్యేకు వినతి



**ఆత్మకూర్,మార్చి 15,ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని జిల్లా వడ్డెరల సంఘం అధ్యక్షులు ఖానాపూర్ గోపాల్ మక్త ల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి వినతి పత్రం అందజేశారు.మక్తల్ క్యాంపు కార్యాల యంలో గోపాల్ ఆధ్వర్యంలో వడ్డెర సం ఘం నాయకులు కలిసి వినతిపత్రం సమ ర్పించారు.ఈ మేరకు వారు ఎమ్మెల్యే వివరి స్తూ జిల్లా వ్యాప్తంగా వడ్డీలకు ప్రత్యేక కమిటీ భవనాలు ఏర్పాటు చేయాలని వడ్డెరల సమస్యల పరిష్కరించేందుకు బ్యాంకు లలో వ్యక్తిగత రుణాలు కల్పించాలని ఎలాంటి శత్రులు లేకుండా రుణ సౌకర్యం కల్పించి వడ్డెర కులస్తులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు..

**శ్రీరంగాపురం మండలం,మార్చి 15,ప్రభాతవార్త :** బిఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం జయంతి వేడుకలు మండల కేంద్రంలో అం బేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కాన్షీరాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.పలువురు నాయకులు మాట్లాడుతూ..బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని గ్రహించి బహుజన్ సమాజ్ పార్టీ నీ స్థాపించి బహు జనులకు రాజ్యాధికారం,చట్టసభల్లోకి వెళ్లడా నికి మార్గ నిర్దేశం చేసిన రాజకీయ దురంధ రుడు మన్యశ్రీ కాన్షిరాం అని,కాన్జీరాం సమా జానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం అనంతరం చలో నాగర్ కర్నూల్ కార్యక్రమం లో భాగంగా కాన్సిరాం జయంతి వేడుకలు నిర్వహిం చే సభకు బయలుదేరి వెళ్తున్నామని మండల బిఎస్‌పి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు డి.శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ బిసన్న,నాగేష్,కురుమన్న,సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు..

### ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు 20 బారికెడ్స్‌ను ఇచ్చిన కాసం ఫ్యాషన్ షోరూం యాజమాన్యం: జిల్లా ఎస్పీ రితిరాజు

**గద్వాలప్రతినిధి మార్చి15 ప్రభాతవార్త:** జిల్లాకేంద్రంలో ప్రజారవాణ కు ఏలాంటి ఆటంకాలు లేకుండా ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు మ రిన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్య లు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పబ్లిక్ సర్వీస్‌లో భాగం గా ట్రాఫిక్ పోలీస్ విభాగానికి కాసం ఫ్యాషన్ షోరూం వారు ముం దుకు వచ్చి 20 ట్రాఫిక్ బారికెడ్స్‌ను అందించడం అభినందనీయమ ని ట్రాఫిక్‌ను నియంత్రించడంలో భాగంగా ట్రాఫిక్ మళ్లింపునకు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు, రోడ్డు ప్రమాదాలు జరగ కుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీస్ విభాగానికి బారికెడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే జిల్లాలో నేర నియంత్రణ కు, నేర చెదనకు ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాలను మరి న్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావలసిన అవస రం ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలోట్రాఫిక్ నియంత్రణలో భాగం గా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో




ఉన్న పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసందానించడం జరిగిందని శాంతిభద్రతలకు సంబంధించిన నిఘా, భద్రతను పర్యవేక్షించడంతో పాటు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి సీసీ కెమెరాలతో ఆటోమెటిక్ చలాన్లు విధించడం జరుగుతుందని కావున వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘన చేసి విలువైన డబ్బును వృధా చేసుకోవడమే కాకుండా రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని, అందరూ కూడా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ ఉల్లంఘించిన వారికి ఆటోమేటిక్ జరిమానాలు జనరేట్ అవుతాయి. కావున ట్రిపుల్ రైడింగ్‌లో పిల్లలను తీసుకపోతున్నాము, బంధు వులను తీసుకుపోతున్నాము, ఇతరులను తీసుకుపోతున్నాము అనే దానికి మినహాయింపు ఉండదనే విషయాన్ని వాహనదారులు గ్రహిం చాలని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండా లని సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం చేయవద్దని తెలియజేశారు. వాహనదారులు నో హెల్మెట్స్, సెల్‌ఫోన్ వాడకం, ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణించడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ మొదలైన వివిధ ట్రాఫిక్ ఉల్లంఘనలను వంటి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాలకు గురై శిక్షలకు గురికావద్దని, వాహనదారులకు ఎస్పీ రితిరాజు సూచించారు.

# ఆధారాలు ఉంటే చూపించండి..!

### తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా క్లాస్ వన్ కాంట్రాక్టర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య సాగర్

**వనపర్తి టౌన్,మార్చి 15,ప్రభాతవార్త :** వనపర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో డబ్బులు ఇచ్చిమంటూ తప్పుడు ఆరోపణలు చేసి జిల్లా పోలీసు అధికారికి ఫిర్యాదు చేసిన వారిపై పరువు నష్టం దావా కేసు వేస్తాను అని వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిరుప తయ్య సాగర్ అన్నారు.శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ..పలు జిల్లాలో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తిరుపతయ్య సాగర్ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టేందుకు టెండర్ రావడం జరిగిందని చెప్పారు.2022 సంవ త్సరంలో రావడం జరిగింది.ఈ టెండర్ ఇండ్లకు సంబంధించినవి అన్నిటిని పురోగతిలో పెడుతూ ఉంటే కొందరు పడి రాక.నాపై అక్రమ ఆగాలకు తెర లేపారని ఆయన నాపై జిల్లా ఎస్పీకి ఫిర్యా దు చేయడం సరికాదన్నారు.20 ఇండ్లకు నిర్మాణానికి గాను ఒక కోటి 80వేల రూపాయలు వ్యయంతో టెండర్ రావడం జరిగింద న్నారు.ఇప్పటివరకు 75 లక్షలు పెట్టి కట్టడం జరిగిందని కానీ ఇండ్ల పైన ప్రభుత్వ పరంగా ఏ లబ్ది జరగలేదని తెలిపారు.కానీ కొందరు వ్యక్తులు తన పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పత్రికలలో రెండు కోట్ల 80 లక్షల అవినీతి చేశారంటూ వార్తలు ప్రచురించడమే కాకుండా వనపర్తి జిల్లా పోలీస్ అధికారి ఫిర్యాదు చేశారు.ఇట్టి విషయం పై పోలీసు అధికారులకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందని పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తన పై తప్పుడు ఆరోపణలు చేసి తన వృత్తికి ఆటంకం కలిగించే మానసిక శోభకు గురిచేసిన వ్యక్తుల వారి పై పరువు నష్టం దావా కేసు వేస్తానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహా దారులు ఆర్బి ఆంజనేయులు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకా సత్యం సాగర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్,జిల్లా ఉపాధ్యక్షులు చీర్ల జనార్దన్ సాగర్,మరికుంట చంద్రయుడు సాగర్,పెబ్బేరు శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్

# మా బిసిలకు జరిగిన ద్రోహం క్షమించరానిది : కోట్ల కిశోర్

**మహబూబ్‌నగర్, మార్చి 15 ప్రభాతవార్త :** ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం 40 మండలాలకు చెందిన మహిళా కమిటీ, యువత కమిటీల ప్రతిని ధులతో ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరమ్ రాష్ట్ర ఛైర్మన్ కోట్ల కిశోర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ మా ఓబిసిల ఆత్మగౌరవం, రాజ్యాధికారంపై మేము శ్రమిస్తున్న ప్రక్రియలో భాగంగా ఈసారి మా బిసిల నుండి బలమైన అభ్యర్థిని పోటీలో ఉంచి మా రాజ్యాధికారాన్ని సాధించే క్రమంలో అందులో భాగంగా అన్ని పార్టీలను బిసిలకు టికెట్‌లు ఇవ్వాలని కోరుతూ వచ్చామని, కానీ అన్ని పార్టీలు మరోసారి బిసిలకు ద్రోహం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే బిజెపి పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే, బిసి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించినపార్టీ కట్టుబడి ఉంటుందని నమ్మి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో పాలమూరు బిజెపి అభ్యర్థిగా నిస్వార్థ బిసి అభ్యర్థి శాంతికుమార్‌కు టికెట్ కేటాయించాలని పలుమార్లు బిజెపి పార్టీని కోరడం జరిగిందని,కానీ ఇక్కడ కూడా బిసిలకు ద్రోహమే మిగిలిందని అన్నారు. దశాబ్దాల కాలంగా జరుగుతున్న మోసం, ద్రోహం మళ్లీ పునరావృతం చేస్తూ జనాభా శాతంలో 10 శాతం కూడా లేని వర్గాలకు టికెట్ కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కోట్ల కిశోర్ అన్నారు. ఇక్కడ ఒక్క బిజెపిని కాకుండా అన్ని పార్టీలు మొత్తం బిసిలందరిని మూకుమ్మడిగా ద్రోహం చేశారని, దీనికి ఖచ్చితంగా మా 65 శాతం ఓట్లతో సమాధానం చెబుతామని అన్నారు. ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా రేపటి నుండి అన్ని మండలాలలో బిసిల ఆవేదన ఆగ్రహం, ఆక్రోశాల నిరసన జ్వాలలను చూనిస్తామని, తమ సత్తా ఏంటో అన్ని పార్టీలకు తెలిసేలా, 10 శాతం కూడా లేని సామాజిక వర్గాలకు టికెట్లు ఇస్తూ వారికే సపోర్టు చేస్తున్న ఈ పార్టీలకు కనువిప్పు కలిగేలా చేసే వరకు వెనుకంబ వేయమని కోట్ల కిశోర్ అన్నారు. త్వరలో పాలమూరు జిల్లాలోని బిసి సంఘాల ప్రతినిధులతోసమావేశాన్ని ఏర్పాటు చేసుకుని సమిష్టిగా నిర్ణయం తీసుకుని బిసిలందరి తరపున ఒక్కరిని ఎంపిక చేసుకుని వారిని ఎంపిగా గెలిపించడానికి మేమంతా పూర్తి అంకిత భావంతో పనిచేసి గెలిపించుకుంటామి తెలియజేస్తున్నా మన్నారు. అదేవిధంగా పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గంలో ని 40 మండలాలలోని మా ఓబిసి డెవలప్‌మెంట్‌ఫోరం మహిళా సంఘాల ప్రతినిధులు, యువత కమిటీల ప్రతినిధులు వేల సంఖ్యలో వారి వారి మండల కేంద్రాలలో ర్యాలీలు తీసి ఈ పక్షం రోజుల్లో పత్రికా విలేఖరుల సమావేశంలో ఏర్పాటు చేసి మా బిసిల ఐక్యతను తెలుపుతారని, అనంతరం అన్ని మండల కేంద్రాల నుండి మా మహిళా సంఘాల ప్రతినిధులు, యువత కమిటీల ప్రతినిధులు వేలాదిగా పాలమూరుకు తరలివచ్చి భారీ సమావేశం ద్వారా మా బిసిల సంఘటిత శక్తిని అన్ని పార్టీలకు చూయిస్తామని ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరమ్ నాయకులు బోయ విజయ్, చంద్ర శ్రీకాంత్ యాదవ్, పద్మశాలి సాయి, నర్సింహ, సాయి ముదిరాజ్, వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరమ్ రాష్ట్ర ఛైర్మన్ కోట్ల కిశోర్

### ఇసుక తరలింపుపై కాంగ్రెస్‌లో ముదురుతున్న

# పంచాయితీ అధిష్టానానికి నేతల ఫిర్యాదు..

**ఆత్మకూరు మార్చి 15 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆత్మకూరుమండలంలోని కరివేనగ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలింపుపై ఉమ్మడి మండల కాంగ్రెస్ నేతలమధ్య పంచాయితీ ముదురుతోంది.ఉమ్మడి మండలంలోని అమరచింతకుచెందిన ఇరువురు కాంగ్రెస్ యువ నాయకులు గత మూడురోజుల నుండి అక్రమంగా లారీలలో హైదరాబాద్‌కు ఇసుకను తరలిస్తున్నారు.అంటూ గురువారం రాత్రి ఉమ్మడి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టుగా ఓ సీనియర్ నాయకుడు ప్రభాతవార్తకు తెలిపారు. ఉమ్మడి మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్రస్థాయి నేత అనుచరులమంటూ రాష్ట్ర స్థాయి నేత సామాజిక వర్గానికి చెందిన యువనేత ఒక ఆత్మకూరు మండల నాయకులను చులకనగా చేసి మాట్లాడడానికి కూడా కాంగ్రెస్ నాయకులు అగ్రహంతో ఉన్నారని తెలిసింది. అంతేకాకుండా ఉమ్మడి మండలానికి చెందిన రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నేత కేవలం ఒక్క అమరచింతకు మాత్రమే మద్దతునిస్తూ ఉమ్మడి మండలంలోని సీనియర్ కాం గ్రెస్ నేతలను పట్టించుకోకపోవడం విచారకరమంటూ పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గడిచిన పది సంవత్సరాలుగా పార్టీ ని కాపాడుకుంటూ పార్టీలోనే కొనసాగుతూ ఎన్నో విడుదలకు ఎదుర్కొన్నామని పార్టీ కోసం కలిసి పనిచేశామని తమకు అన్యాయం జరుగు తున్నందున తమ న్యాయం చేయాలంటూ గురువారం రాత్రి అధిష్టానం ముందు ఉమ్మడి మండలానికి చెందిన నలుగురు నాయకులు మొం పెట్టుకోవడం విశేషం ఇదిలా ఉండగా అధిష్టానం మాత్రం రానున్న సాధారణ ఎన్నికలు ముగిసిన అనంతరమే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని అందరికి న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇవ్వడంతో నేతలు శాంతించినట్లుగా తెలిసింది.

## 100 మైనారిటీ విద్యార్థులకు సివిల్స్ కోచింగ్ :డిఎం డబ్ల్యూఓ

**గద్వాలప్రతినిధి మార్చి 15 ప్రభాతవార్త:** యూపిఎస్సి సిఎస్ఎ టిఐ 2025 పరీక్షకోసం 2024-25విద్యా సంవత్సరంలో 100మైనారిటీ అభ్యర్థులకు ఉచితకోచింగ్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లామైనార్టీ సంక్షేమశాఖ అధికారి యం.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిక్షణకు మొదటిసారిప్రవేశం పొందే అభ్యర్థులందరు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోగలరని,ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, రిజర్వేషన్లు నియమంప్రకారం మహిళ అభ్యర్థులకు 33.33ఋ% సీట్లు అన్ని రిజర్డు కేటాగిరిలలో వికలాంగులకు 5%సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఆప్టిట్యూడ్ టెస్టులో ప్రవేశంకోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారణ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు ముస్లిం,క్రిస్టియన్,సిక్కు,జైన్,బుద్దిన్,పార్సీలు ఈనెల 15నుండి 20వరకు ఆన్‌లైన్‌వెబ్‌సైట్ ద్వారా దారఖాస్తు చేసుకోగల రు. పరీక్ష తేది ఈనెల 28 ఆదివారం సమయం ఉదయం10.30నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30వరకు జిల్లాకేంద్రంలో గల మైనార్టీస్ రెసిడెన్సియల్ పాటశాలలో ప్రవేశపరీక్ష నిర్వహించబడును. కావున ఆసక్తి గల మైనార్టీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసు కోగలరని తెలియజేయనైనది. మరిన్ని వివరాలకు 040 23236112 నెంబర్ వెబ్ సైట్ లోగాని సంప్రదించగలరని తెలిపారు.

### అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వ పాఠశాలల వలె

# ఒక పూట అంగన్వాడి కేంద్రం నడిపేందుకు అనుమతించాలి...

### తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్

**వనపర్తి టౌన్,మార్చి 15,ప్రభాతవార్త :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డి.డబ్ల్యూ.ఓ లక్ష్మీ బాయి కి వినతిపత్రం అందజేయడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ పాఠశాలల వలె ఒక పూట అంగన్వాడీ కేంద్రం నడిపేందుకు అనుమతించాలని ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చినట్లుగానే మే నెల అంతా టీచర్లకు,హెల్పర్లకు ఒకేసారి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పాడయిన ఫోన్లతో ఫ్యామిలీ సర్వే చేయలేమ ని ల్యాప్టాప్ లు ఇచ్చాకే ఫ్యాలిటీ సర్వే చేస్తామని డిమాండ్ చేశారు.8 నెలల రూమ్ రెంట్లు వెంటనే చెల్లించాలని కోరారు.సిలిండర్ బిల్లులు,మూడు సంవత్సరాల ఈవెంట్స్ డబ్బు లు వెంటనే చెల్లించాలని వినతిపత్రంలో తెలియజేశారు.ప్రభుత్వానికి పంపుతానని ప్రభుత్వం ఇచ్చే ఆదేశాల ప్రకారము నడుచుకుంటామని డి.డబ్ల్యూ.ఓ లక్ష్మి బాయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూ నియన్ జిల్లా అధ్యక్షులు పుట్టాంజనేయులు,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత,జి.జ్యోతి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ పాల్గొన్నారు.



జిల్లా సంక్షేమ అధికారి డి.డబ్ల్యూ.ఓ లక్ష్మి కి వినతిపత్రం ఇస్తున్న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

## నేడు ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ రాక

**ఆత్మకూర్ మార్చి 15 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని కత్తేపల్లి గ్రామంలో గల వీరభద్ర స్వామి ఆలయానికి శ్రీశైలం పీఠాధిపతి వస్తుందనే పద్యంలో శనివారం రోజు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆత్మకూర్‌కు వస్తున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా విలేకరులకు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ రాక సందర్భంగా ఉమ్మడి ఆత్మ కూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండలానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ప్రణాళిక సంఘం ఛైర్మన్ కి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నేతృత్వంలో నివేదికలు అందజేయ నున్నట్లుగా వారు వివరించారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నతంగా ఎదగాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.నాగేష్



**పెద్దమందడి మార్చి 15 ప్రభాతవార్త:** విద్యార్థులంతా భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.నగేశ్ సూచించారు. శుక్రవారం పెద్దమందడి మండలం మోజర్లలో 63,64 పోలింగు స్టేషన్ల సందర్శన అనంతరం జడ్పి పాఠశాలకు ఆకస్మికంగా వెళ్లా రు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న స్వయం పరిపా లన దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన వేళ అదనపు కలెక్టర్ విద్యార్థిగా మారి తరగతి గదిలో కూర్చుని పాఠాలను విన్నారు. అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించి వారిలో ఒకరికి నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే భవిష్యత్తు లక్ష్యలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు. గొప్పగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతగూటికి బిఆర్ఎస్ కౌన్సిలర్..



**వనపర్తి టౌన్,మార్చి 15,ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపల్ కౌన్సి లర్ ద్యావర పద్మ శేఖర్ రాజీనామా ఉపసంహరణ చేసుకొని బిఆర్‌యస్ పార్టీలోనే కొనసాగుతా అన్ని తెలిపారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,రావుల.చంద్రశేఖర్ రెడ్డి అంటే నాకు ఎంతో అభి మానం అని రావుల నాతో మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి నాయ కత్వములో పని చేయాలి భవిష్యత్తు ఉంటుందని నాకు నచ్చజె ప్పడం మరియు నిరంజన్ రెడ్డి కూడా ఎంతో ఆప్యాయతతో పిలి పించి మాట్లాడడం వల్ల బి.ఆర్.యస్ పార్టీలో కొనసాగాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.నాకు సహకరించిన పి.రమేష్ గౌడ్,వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్,కౌన్సిలర్.బండారు.కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనకు అండగా పాదయాత్ర

### పాదయాత్రలో ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనకు అండగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ చేపట్టిన పాదయాత్ర

**ఇటిక్యాల,మార్చి 15 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనకు అండగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత కుమార్ పార్లమెంట్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో పాదయాత్ర నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌నుండి అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలతో కలిసి పాదయాత్ర ప్రారంభించి జమ్ములమ్మ ఆలయం వరకు కొనసాగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎంపి టికెట్ ఎవరికి ఇచ్చినా అధిష్టానం ఆదేశాల మేరకు పార్లమెంట్ పరిధి లోని ఏడు నియోజకవర్గాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలకు గాను 5 గ్యారంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారన్నారు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ఆధ్వర్యంలో కొనసాగిన పాదయాత్రలో జడ్పీఛైర్మన్ సరిత తిరుపతయ్య, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగశిరోమణి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రాధా బజారన్న, సీనియర్ నాయకుడు తనగల సీతారాంరెడ్డి, మాజీ జడ్పీటిసి మద్దిలేటి, ఇటిక్యాల మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు జోగుల రవి, వెంకటేష్ యాదవ్, శ్యాంరావు, మద్దిలేటి యాదవ్, జయచంద్రారెడ్డి, మధు నాయుడు, నీలి శ్రీనివాసులు, రాజ్‌కుమార్, బజారన్న, ఈదన్న నాయుడు, బలరాముడు, యువరాజు, ప్రభుదాసు, మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పెద్ద రథోత్సవం



**వెల్దండ, మార్చి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండాల గ్రామంలో వెలిసిన అంబరా మలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శివరాత్రి నుంచి కన్నుల పండువగా అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి స్వామి వార్ల పెద్ద రథోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. ఆలయ అర్చకులు స్వామివార్లకు దేవాలయం నుంచి ప్రత్యేక పల్లకి సేవా ద్వారా తీసుకొచ్చి రథం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో రథోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి రథాన్ని లాగారు. అంబ రామలింగేశ్వరస్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. శుక్రవారం తెల్లవారుజాము 3గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు గాలిగోపురం చుట్టుతిప్పారు. అనంతరం భక్తులు స్వామి వార్లను దర్శించుకొని వంటావార్పు చేసుకొని సహపంక్తి భోజనం చేశారు. ఎస్ఐ రవిఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటు చేసుకోకుండా గట్టిపోలీస్ బందో బస్తునిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ప్రసాద్, ఆలయ అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్యశర్మ, శివప్రసాద్‌శర్మ, సంతోష్‌శర్మ,వీరేష్‌శర్మ, నరహరి, ఆలయ కమిటీ సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాన్యవర్ కాన్షీరామ్ జయంతి వేడుకలు



**గద్వాల ప్రతినిధి మార్చి 15 ప్రభాతవార్త:** బహుజన రాజ్యాధికారం కోసం కాన్షిరాం ఎంతో కృషి చేశారని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. గద్వాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో శుక్రవారం వివిధ ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించి మాట్లాడుతూ కాన్సిరాం ప్రయాణించడానికి ఒక సైకిల్, దారి ఖర్చుల కోసం చేతిలో ఒక హుండీ, తను ప్రసంగించిన చోట బహుజనులు హుండీలో వేసిన డబ్బుతో ఉత్తర ప్రదేశ్ అంతటా తిరిగి బహుజన రాజ్యం తీసుకోచ్చాడు అన్నారు. భారతదేశంలో అసమాన హిందూ కులవ్యవస్థ వలన మానవహక్కులను కోల్పోతున్న పీడితులైన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీ ప్రజలైన బహుజనుల కోసం పెద్ద పోరాటం చేశాడని అన్నారు. అణచివేతకు గురవుతున్న మహిళలు కోసం పోరాటం చేసిన బహుజన ఫోర్ ఫాదర్లు గౌతమ బుద్ధ, సంత్ కబీర్, మహాత్మా జోతిబాపూలే సావిత్రి బాయిపూలే,చత్రపతి సాహూ మహారాజు, నారాయణ గురు, బిర్సా ముండా, పెరియార్, కోమరం భీమ్ డా.బి.ఆర్ .అంబేద్కర్ రామాబాయి అంబేద్కర్ ల బాటలో నడిచాడు అన్నారు .బహుజన మహనీయులందరినీ తనకు ,మన సమాజానికి ఆదర్శంగా తీసుకుని బహుజన రాజ్యాధికారం కోసం తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన మాన్యవర్ కాన్షీరామ్ గురించి బహుజనులు తప్పనిసరిగా అధ్యయనం చేయాలన్నారు . సాహెబ్ కాన్షీరామ్ పని విధానంలో కాకుండా ఎవరైనా మేం బహుజన రాజ్యధికారం కోసం పనిచేస్తున్నాం అంటున్నారు. అంటే నీటిపై వ్రాసిన మాటలనే అనుకోవాలి. బహుజన రాజ్యసమితి నాయకులు ఎం.వాల్మీకి, కె.వినోద్ కుమార్, కోళ్ల హుస్సేన్,బహుజన సేనదానయ్య, టీవీనాయకుడు నాగరాజు, డా.ప్రేమ్ కుమారు, రైతుసంఘం నాయకులుగోపాలరావు, బిఎస్ఐ కృష్ణ,శివరాజు, పాల్గొన్నారు.

## జిల్లాలో మూడు ఉచిత డీఎస్సీ, టెట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం

**మక్తల్,మార్చి 15 ప్రభాతవార్త :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మక్తల్, నారాయణపేట, కొడంగల్‌లో మూడు డీఎస్సీ, టెట్ పరీక్ష ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. నారాయణపేట జిల్లా వెనుకబడ్డ ప్రాంతంలో అనేకమంది విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లే కోచింగ్ సెంటర్లు డబ్బులు కట్టి చదివే పరిస్థితిలో లేనందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి నారాయణపేట జిల్లాలో ఈ మూడు నియోజకవర్గాల్లో బీఈడి, టెట్ అభ్యర్థులకు డీఎస్సీ కోసం ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన కోరారు. నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగులు అందరుకూడా ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పేద విద్యార్థుల తల్లి దండ్రులకు మేలు చేసిన వారవుతారని రామలింగం అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నారాయణపేట జిల్లాపై విద్య, వైద్యం పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలకు అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహ, వెంకటేష్ ఉన్నారు.

## తండాల్లో ఎక్సైజ్ దాడులు..

### -1400 లీటర్ల బెల్లం పానకం, 20 లీటర్ల గుడుంబా ధ్వంసం



**వెల్దండ, మార్చి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లంతోట బావితాండ, కళ్యాణవాగు తాండ, ఎంజీ తాండ, పిల్లికండ్లతాండల్లో అక్రమంగా నాటుసారా కాస్తున్న వారిపై ఎక్సైజ్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 1400 లీటర్ల బెల్లం పానకంతో పాటు 20 లీటర్ల గుడుంబాను పారబోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైన అక్రమంగా నాటుసారా విక్రయిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వాల్మీకి, బోయల సంక్షేమానికి రూ. 500 కోట్లు కేటాయించాలి

- తెలంగాణ వాల్మీకి బోయల సంఘం నాయకులు
- రేపు మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర పదాధికారుల సమావేశం



మాట్లాడుతున్న తెలంగాణ వాల్మీకి బోయల సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 15 ప్రభాతవార్త :** వాల్మీకి బోయల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ వాల్మీకి బోయల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో తెలంగాణ వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కప్పెట నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బోయ వాల్మీకుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ బి. కురుమయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కులవృత్తి లేని మా వాల్మీకి బోయలకు వెంటనే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి అందులో పాలకమండలి నియమించి ప్రభుత్వం వెంటనే రూ. 500ల కోట్లు నిధులు కేటాయించి బోయల సంక్షేమానికి పెద్దపీట వేసి ఆదుకోవాలని కోరారు. విద్య, ఉద్యోగ, వైద్య, రాజకీయ రంగాలలో మా బోయ వాల్మీకులకు సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా డా. చెల్లప్ప కమిషన్ రిపోర్టు ఆధారంగా కేంద్రానికి పంపించి వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్దణ జాబితాలో చేర్పించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా బోయ వాల్మీకులు విస్మరించి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిస్తామని చెప్పి మోసం చేసిందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకి బోయలను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఆరు లక్షల ఉన్న వాల్మీకి బోయలకు బిసిలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని అడిగితే ఏ పార్టీ కూడా ఎంపీ సీటు కేటాయించలేదన్నారు. ఆదివారం ఉదయం 10 గం.లకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ముఖ్యమైన వాల్మీకి బోయ రాష్ట్ర పదాధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ ప్రారంభిస్తామనితెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సతీష్‌కుమార్, జిల్లా వాల్మీకి యువసేన అధ్యక్షులు కావలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బోయ నాగరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు బోయసత్యం, ఉద్యోగ నాయకులు జయరాం తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



**పానగల్,మార్చి 15,ప్రభాతవార్త:** ఢిల్లీలో మద్దతు ధర కోసం రైతులు చేస్తున్న పోరాటాన్ని అణగదొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలు ఆపివేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఎఎ ఎన్ఆర్‌ని రద్దు చేయాలని సిపిఎం,జిల్లా కార్యదర్శి జబ్బార్ డిమాండ్ చేశారు.పానగల్ మండల కేంద్రంలోని శుక్రవారం నాడు సిపిఎం పార్టీ పానగల్ మండల నాయకులు ఎం వెంకటయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సిపిఎం పానగల్ మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఉద్దేశంతో ఎటువంటి చర్చ లేకుండా ఆగమేఘాల మీద తీసుకొచ్చిన సిఎఎ ఎన్ఆర్సిని రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదని అన్నారు. దేశంలో క్రిస్టియన్,ముస్లిం మైనార్టీల మీద బీజేపీకి ఉన్న వ్యతిరేకతలో సిఎఎ ఎన్ఆర్సి ద్వారా అనగదొక్కాలని కుట్ర కు బిజెపి తెరలేపిందని దీంతో దేశంలో విద్వే శాలను రెచ్చగొట్టే సాంప్రదాయానికి బిజెపి శ్రీకారం చుట్టిందని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో సరిహద్దులో రైతులు కనీస మద్దతు ధర స్వామినాథన్ కమిషన్ సిఫార్సు లఅమలు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే బ్రిటిష్ కాలం కంటే క్రూరమైనటువంటి నిర్బంధాలను రైతులపై ప్రయోగిస్తున్నారని విమర్శించారు.రైతుల పై డ్రోన్ కెమెరా ల ద్వారా బాష్ప వాయువులను ప్రయోగిస్తూ రైతులను దేశద్రోహులుగా చూపించే కుట్ర జరుగుతున్నదని అన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసులను మెచ్చుకున్న బిజెపి స్వామినాథన్ కు ఆయన ఇచ్చిన సలహాలను మాత్రం పాటించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఎలక్ట్రోరల్ బాండ్లను బిజెపి సేకరించి ఆ యొక్క డాటాను సుప్రీంకోర్టుకు అందజేయడంలో విఫలమైన ఎస్బిఐ చైర్మన్ వెంటనేతొలగించాలని ఎలక్ట్రోలల్ బాండ్లపై సిబిఐ విచారణ జిల్లా సుప్రీంకోర్టు సూచించిన విధంగా ఆ బాండ్లను వివరాలను బహిర్గతం చేయాలని కోరారు.దేశంలో అధికారంలోకొ స్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న బిజెపి హామీ నీటి మూటగానే మారిందని ఎద్దేవ చేశారు.విదేశీ బ్యాంకులో మురుగున్న నల్లధనాన్ని వెలికితీసి దేశ ప్రజల ప్రతి అకౌంటులో 15 లక్షల రూపాయలు నగదు జమ చేస్తామన్న బిజెపి ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని అన్నారు. ప్రతి మహిళా అకౌంట్లో వేస్తానన్న 2500 నగవును వెంటనే జమ చేయాలని సూచించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరుతో 200 యూనిట్ల ఉచిత కరెంటును అమలుకు ఆటంకంగా మారిందని ఈ నేపథ్యంలో ప్రజలందరికీ జీరో బిల్లులు ఇచ్చే విధంగా ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి లేఖ రాసి పక్క అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు.వేణుగోపాల్,జంబులయ్య,భీమయ్య,జి.వెంకటయ్య,కాజా.సూర్యవంశం,రాము.ఎన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలకు ప్రజల్లో నూరు మార్కులు

### కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి



**కొత్తకోట మార్చి 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు నేటితో వంద రోజులతో ప్రజలలో నూరు మార్కులు సాధించిందని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కిందఇంటి స్థలం కలిగిన పేదలకు ఇంటికి ఐదు లక్షల చొప్పున సహాయం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల లోపు లబ్దిదారులకు ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహిళల కళ్లల్లో ఆనందాన్ని నింపారని అన్నారు. వైద్య ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్‌తో సహ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాలను అమలు చేసి స్వల్ప వ్యవధిలో ప్రభుత్వ పథకాలు పూర్తి చేసిన చరిత్ర ఎప్పుడు లేదు 100 రోజుల్లో అమలు చేసి చూపించడంతో ప్రతిపక్షాలకు జీర్ణించుకోవడం లేదని అన్నారు.100 రోజుల తర్వాత ప్రజలు బాధలు వినే నాథుడు దొరికాడంటూ ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. అదే విధంగా 100 రోజులలో 30 వేల ఉద్యోగాలను భర్తి చేసి నిరుద్యోగుల ఆశలను ఈ ప్రభుత్వం నిలబెట్టిందని అన్నారు. గతబిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డ గత ప్రభుత్వానికి పట్టలేదని మండి పడ్డారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో దాదాపు రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసిఖాళీ ఖజానానుకాంగ్రెస్‌కు అప్పజెప్పి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంద వెంకటేశ్,రైతు సంఘంనాయకుడు ఆనంబాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడ సంబరాలు



**శ్రీరంగాపురం మండలం,మార్చి 15,ప్రభాతవార్త :** మండలంలో పోషణ పక్వాడ సంబరాలు మార్చి 9వ తేదీన ప్రారంభమై ఈ నెల 23వ తేదీ వరకు ఈ సంబరాలు జరగనున్నాయని రెండవ అంగన్వాడి కేంద్రం టీచర్ కైసర్ బేగం తెలిపారు.అందులో భాగంగా శుక్రవారము మండల కేంద్రంలోని అంగన్వాడీ రెండవ కేంద్రంలో మండల కేంద్రంలోని ఐదు అంగన్వాడీ కేంద్రాల టీచర్స్ అందరూ కలిసి పోషణ పక్వాడా సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బాలీశ్వరమ్మ,ఏఎన్ఎం శ్రీదేవి పాల్గొనడం జరిగింది. పోషణ పక్వాడ సంబరాలలో భాంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బాలీశ్వరమ్మ లబ్దిదారులకు,గర్భిణీ బాలింతలకు చిరుధాన్యాల ఆధారిత వంటకాలు ,ప్రోటీన్లు,ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల పై అవగాహన చేయడం జరిగింది.వాటిలో ఉండే పోషకాల గురించి తెలపడం జరిగింది. ఏఎన్ఎం శ్రీదేవి మాట్లాడుతూ..ప్రతి గర్భిణీ బాలింత ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవాలని,ఇలా తీసుకుంటేనే తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఎప్పటికప్పుడు ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ చెకప్ లు చేసుకోవాలని,రక్తహీనత లేకుండా చూసుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కైసర్ బేగం,మంజులరాణి, శాంతాబాయి, కవిత,రాధా,ఆశ వర్కర్ కల్పన,గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘం ఎన్నికలు

**వనపర్తి టౌన్,మార్చి 15,ప్రభాతవార్త: వనపర్తి** పట్టణంలోని జిల్లా కోర్టు నందు న్యాయవాదుల సంఘంకి నోటిఫికేషన్ జారీ చేసిన ఎలక్షన్ ఆఫీసర్ ఉత్తరయ్య వారు మాట్లాడుతూ 28.3.2024 నాడు ఎలక్షన్ జరగనున్నాయి.18.3.2024 రోజు నుండి నామినేషన్లు 20.3.2024 వరకు నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుది స్కృటిని 21.3.2024 మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు ఉంటోంది.విత్డ్రాల్ తేదీ : 22.3.2024 నాడు సాయంత్రం 4 గంటల వరకు ఉంటుంది అదే రోజు సాయంత్రం 5 గంటల వరకు పోటీలో ఉన్న వ్యక్తుల పేర్లను ప్రకటించి నోటీస్ బోర్డ్ లో పెట్టడం జరుగుతుంది.అదేవిధంగా ఎలక్షన్ 28.3.2024, 10 గంటలకు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎలక్షన్ జరుపబడును అదే రోజు 3:15 నిమిషాలకు కౌంటింగ్ జరుపబడుతుంది తదుపరి ఎన్నికలయినా వ్యక్తుల పేర్లు ప్రకటించడం జరుగుతుంది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు 01.04.2024 నాడు ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలియపరుస్తున్నాము.



ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

## పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**పానుగల్ మార్చి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని యుపిఎస్ పాఠశాలను మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించారు. శుక్రవారం ఆయన పాఠశాలలోని రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 4,5వ తరగతి విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్ గణిత సామర్థ్యాలను పరిశీలించారు.అనంతరం అందరూ విద్యార్థులు తెలుగు ధారాళంగా చదివేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ఖిల్లా గణపురం మార్చి 15 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన సింగన మొని బాలకృష్ణ 45 సంవత్సరములు బీర్కాన్ చెరువులో దిగి ఈదుతుండగా చెరువులోని ముళ్లపదలు చుట్టుకుని ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి తరలించినట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు.మృతుడికి భార్య యాదమ్మ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండాల దేవాలయ ఆవరణలో యెన్నమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని యెన్నమ్స్ ఆసుపత్రి చైర్మన్ యెన్నమ్ హరికాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందించారు. వైద్య శిబిరంలో 154మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యెన్నమ్స్ వైస్ చైర్మన్ యెన్నం అంజన్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ ధ్యాప సందీప్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, వైద్యులు శ్రీనివాసులు, ఈఓ ప్రసాద్, సిబ్బంది సలీం, బొక్కల శ్రీను, మెరుగు రాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపిని కలిసిన ఎమ్మెల్యే



మాజీ ఎంపి జితెందర్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,మార్చి 15 ప్రభాతవార్త:** మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపి జితెందర్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మక్తల్ స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. తనతో పాటు నారాయణపేట ఎమ్మెల్యే నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మక్తల్,మార్చి 15 ప్రభాతవార్త:** మండలంలోని మాద్వార్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ హోదాలలో వారి విధులు ఒక్కరోజు చక్కగా నిర్వహించి ఉపాధ్యాయులను అలంకరించారు. కలెక్టర్ గాయత్రి, డీఈఓగా మహేష్, ఎంఈఓగా జాంపుల్ నీరజ, ఉపాధ్యాయులుగా శ్రీచరణ్, శైలజ, కేదారేశ్వరి, అయ్యారు. కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు రామాంజనేయులు, బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

### - అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర,మార్చి15 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలునిర్వహించారు.ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్య వైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు.లలితా సహస్రనామ పారాయణంకార్యక్రమాన్ని కూడనిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానంకమిటీ అధ్యక్షుడుకల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి,జిల్లావిశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతోపాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

